## పత్రికాప్రకటన

ఉద్దేశం: జీవిత నైపుణ్యాలను కలిగి ఉన్న యువత, ప్రమాదకర ప్రవర్తనను మరియు పరిస్థితులను అధిగమించగలుగుతుంది మరియు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతారు. పరిజ్ఞానం, శక్తివంతమైన మరియు ఆరోగ్యకరమైన యువత జీవితంలో ఆరోగ్యకరమైన ఎంపికలను చేయడానికి, సానుకూల మరియు ప్రగతిశీల ప్రభావాన్ని సృష్టించేందుకు భరోసా ఇవ్వగలరు

తేది: 13/01/2019

**Venue:** హోటల్ ప్లాజాలో

Time: 10 AM to 12 PM
Chief Guest: Mr. Jagadeeshwar , Principal Secretary, WCD&SC Department, Telangana
Guests of Honour: Smt. Viziendira Boyi IAS, Director, WD&CW Department and Dr. Hima Bindu, Nodal Officer, YUVA, Niloufer Hospital & President- Paediatric Academy of Telangana State (PATS) – 2018

**Participants:** Doctors from PATS, State Child Protection Unit, District Child Protection Unit, representatives of NGOs, WD&CW Dept., representatives of Health Dept., and representatives of Education Dept.

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర పీడియాట్రిక్ అకాడమి సహకారంతో నవంబర్ 2018 లో కౌమార సాధికారత కార్యక్రమం ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్నిశ్రీ M. జగదీశ్వర్ IAS, ముఖ్య కార్యదర్శి, WCD & SC, శాఖ, తెలంగాణ ప్రభుత్వం, శ్రీమతి విజయేందిర బోయి ఐఏఎస్, డైరెక్టర్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, డాక్టర్ హిమా బిందు, నోడల్ ఆఫీసర్, తెలంగాణ రాష్ట్ర పీడియాట్రిక్ అకాడమి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు, ఇతర పౌర సమాజ సంస్థల సభ్యుల సమక్షంలో ప్రారంభించారు .

ఈ కార్యక్రమంలో భాగంగా, పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యనభ్యశిస్తున్న10-20 సంవత్సరాల వయస్సు ఉన్న బాల బాలికల కోసం కౌమారదశ విద్య మరియు సాధికారికతకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర వనరుల కేంద్రం, 'యువ', నీలోఫర్ హాస్పిటల్ రెండు manuals తయారు చేసారు. ఈ మాడ్యూల్ జనవరి 13, 2019 న హోటల్ ప్లాజాలో 10 AM నుండి 12 PM వరకు విడుదల చేయబడుతు ంది -

ఈ మాడ్యూల్ న్యూట్రిషన్ యొక్క ప్రాముఖ్యత, యుక్తవయస్సు, లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్యం వంటి ముఖ్య అంశాలు, శరీరం మరియు మనస్సుకి సంబంధించిన జాగ్రత్తలు గురించి, యువత ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించడానికి ఉద్దేశించింది. ఈ దుర్భల వయస్సు సమూహంలో మానసిక ఒత్తిడులు, జీవన నైపుణ్యాలు, ప్రమాదకర ప్రవర్తనను మరియు పరిస్థితులను, మెడికల్ మరియుచట్టపరమైన సమస్యలు, యువత సాధికారిక త , లింగ సున్నితత్వం మరియు సమానత్వం మరియు మార్పును సృష్టించడంలో యువకులు మరియు మహిళల పాత్ర గురించి అవగాహన కల్పించడానికి ఉపకరిస్తుంది.

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర పీడియాట్రిక్ అకాడమి సమన్వయంతో ఈ కార్యక్రమం ప్రతి పాఠశాలలో, కళాశాలలో కౌమారదశలో అదురయ్యే సమస్యలపై అవగాహనా కల్పిస్తూ ఉంటుంది. ప్రతి జిల్లా యొక్క PATS సభ్యుడు ప్రతి నెల ఒక పాఠశాల లేదా కళాశాలను జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ మరియు డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సహకారంతో ప్రోగ్రామ్తో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమ లక్ష్యం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కౌమార దశలో ఉన్న బాల బాలికలను శక్తివంతం చేయడం.